# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

18 వ వసంతంలోకి



మెదక్



సంగారెడ్డి



సిద్దిపేట

సోమవారం 24 ఫిబ్రవరి 2025


## ప్రజావాణి దరఖాస్తులు హెల్ప్ డెస్క్ ద్వారా స్వీకరణ : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిది: ఎమ్మెల్సీ ఎన్నికల విధులు కేటాయించిన వివిధ శాఖల అధికారులు అందుబాటులో ఉండరు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.

24-02-2025 సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు హెల్ప్ డెస్క్ ద్వారా మాత్రమే దరఖాస్తులు సమర్పించాలని, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ విజ్ఞప్తి చేశారు . ప్రజావాణి కార్యక్రమం పై కలెక్టర్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికలసందర్భంగా సంబంధిత శాఖల అధికారులు విధుల్లో నిమగ్నమై ఉన్నందున. అధికారులు ప్రజావాణికి అందుబాటులో ఉండరని తెలిపారు. ప్రజలందరూ 24.02.2025 సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ లో ప్రజావాణి దరఖాస్తులు అందజేయాలని కలెక్టర్ తెలిపారు.

ఇట్టి విషయాన్ని ప్రజలందరూ గమనించి సహకరించాలన్నారు.

## టిడబ్ల్యూ జేఎఫ్ ఆధ్వర్యంలో కలెక్టర్ కు వినతి పత్రం

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి...జర్నలిస్టుల పరిస్థితులు దారుణంగా మారాయి. అనేక ఓడిదుడుకుల మధ్య వృత్తిబాధ్యతలు నిర్వహిస్తున్నారు. చాలీచాలని వేతనాలతో బతుకులీడుస్తున్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉండే మీడియాను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయి. కనీస సమస్యలను పరిష్కరించకుండా ఏండ్ల తరబడి జాప్యం చేస్తున్నాయి. ఈనేపథ్యంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కమిటీ సోమవారం రాష్ట్ర వ్యాప్త నిరసన కార్యక్రమాన్ని చేపట్టింది. అందులో భాగంగా సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం ఇవ్వడం జరుగుతోంది అని జిల్లా అధ్యక్షులు ఎల్గోయి ప్రభాకర్., కార్యదర్శి.సీలంకోటి సురేందర్ తెలిపారు. ఇట్టి కార్యక్రమానికి జిల్లాలోని టిడబ్ల్యూ జేఎఫ్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని వారు అన్నారు.

## భయపెడుతున్న కాలుష్య రక్కసి



మిగతా 8లో

## భిన్నత్వంలో ఏకత్వం చాటడం అభినందనీయం

### పటాన్చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సరస్వతీ పూజ, హెల్త్ క్యాంప్ కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపల్ పరిధిలోని బతుకమ్మ ఘాటు వద్ద ఉత్తర భారతీయులు ఏర్పాటుచేసిన సరస్వతీ పూజ కార్యక్రమంలో పటాన్చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సరస్వతి మాత చిత్రపటానికి వారితో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన హెల్త్ క్యాంపును జిఎంఆర్ ప్రారంభించారు. భిన్నత్వంలో ఏకత్వం చాటేలా ఉత్తర భారతీ-యులు చేపట్టిన కార్యక్రమం ఎంతో అభినందనీయమన్నారు. మినీ ఇండియా లాంటి బొల్లారంలో అన్ని రాష్ట్రాల ప్రజల ఆచార సాంప్రదాయాలకు పెద్దపీట వేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా పారిశ్రామికవాడలో కార్పొరేట్ వైద్య సేవలను పేదలకు అందించేందుకు ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం సంతోషదాయకమన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఎమ్మెల్యే జిఎంఆర్ స్థానిక నాయకులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి బాల్రెడ్డి మాజీ ఎంపీపీ రవీందర్ రెడ్డి, మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు వి. హనుమంత్ రెడ్డి, సాయికిరణ్ రెడ్డి, శ్రీకాంత్ యాదవ్, సతీష్, బీరప్ప యాదవ్, నాయకులు రత్నం పుండరీకం, నిర్వాకులు, వైద్య బృందం పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నేతలు మాట్లాడేటప్పుడు నోరు అదుపులో పెట్టుకోవాలి.. ఇళ్లేందుల రమేష్

సంగారెడ్డిమేజర్ న్యూస్ ప్రతినిధి: బీఆర్ఎస్ నేతలు, ముఖ్యంగా మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి, అధికారాన్ని కోల్పోయిన అక్కసుతో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గురించి అవాకులు చవాకులు మాట్లాడటం తీవ్రంగా ఖండిస్తున్నామని మెదక్ పార్లమెంట్ టిడిపి కన్వీనర్ ఇళ్లేందుల రమేష్ తెలిపారు. సంగారెడ్డిలో జరిగిన టిడిపి సమావేశంలో ఆయన మాట్లాడారు.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్కు ముఖ్యమంత్రిగా వ్యవహరించిన చంద్రబాబు నాయుడు విజనరీ లీడర్ అని, అలాంటి నేతపై దుష్ప్రచారం చేయడం జగదీశ్వర్ రెడ్డి చేతగానితనానికి నిదర్శనం అని వ్యాఖ్యానించారు. మాట్లాడేటప్పుడు జగదీశ్వర్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకోవాలని, లేకుంటే ప్రజల చేత తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.తెలంగాణలో ఒక్క ఎమ్మెల్యే లేకున్నా చంద్రబాబు నాయుడిపై ప్రజల్లో అపారమైన ఆదరణ ఉందని, ఆయన నాయకత్వంతోనే రెండు లక్షల మంది తెలంగాణలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకున్నారని తెలిపారు. బడుగు బలహీన వర్గాలకు పూర్తిగా న్యాయం చేసిన నాయకుడు చంద్రబాబు నాయుడు మాత్రమేనని పేర్కొన్నారు.

**బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ అప్పుల ఊబిలో**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు హైదరాబాద్ అభివృద్ధికి ఎంతో కృషి చేసిన చంద్రబాబు నాయుడు, తెలంగాణను మిగులుబడితో ఉంచారని, కానీ బీఆర్ఎస్ పాలనలో స్కాంలు, దోపిడీలతో రాష్ట్రాన్ని 6 లక్షల కోట్ల అప్పుల్లో నెట్టేశారని ఆరోపించారు.పాలనలో ఉన్నప్పుడు కృష్ణా జలాల విషయంలో తెలంగాణకు అన్యాయం జరిగితే, అప్పటి సీఎం జగన్మోహన్రెడ్డితో చేతులు కలిపిన బీఆర్ఎస్ నేతలు, ఇప్పుడు అధికారాన్ని కోల్పోయిన తర్వాత మరొకరి మీద నింద వేయడం బాధ్యతారాహిత్యమని అన్నారు.గత 10 ఏళ్ల పాలనలో బీఆర్ఎస్ నేతలు లక్షల కోట్ల రూపాయలు కమీషన్ల పేరిట దండుకున్నారని, ఇప్పుడు ప్రజల ముందుకు వెళ్లలేని పరిస్థితిలో చంద్రబాబు నాయుడు మీద అబద్దపు ఆరోపణలతో ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు.

**బీఆర్ఎస్ పార్టీ ఇప్పటికే కనుమరుగు**

ఇప్పటికే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఘోర పరాజయాన్ని చవిచూసిన బీఆర్ఎస్ ఎన్ని ప్రయత్నాలు చేసినా ప్రజలు పట్టించుకునే స్థితిలో లేరని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో గుండుసున్నా వచ్చినా, ఇంకా బీఆర్ఎస్ నేతలకు బుద్ధి రాలేదని ఎద్దేవా చేశారు.



ఈ సందర్భంగా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, బీఆర్ఎస్ నేతలు చంద్రబాబు నాయుడిని అడ్డుకోవాలని చూస్తే, తెలంగాణలో టిడిపి కార్యకర్తలు గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. తెలుగుదేశం పార్టీపై అనవసర విమర్శలు చేస్తే, ప్రజలు సహించరని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో మెదక్ పార్లమెంట్ టిడిపి కన్వీనర్ ఇళ్లేందుల రమేష్, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, అడహక్ కమిటీ సభ్యులు వివి నర్సింలు, బందెన్న గౌడ్, మల్లేశం యాదవ్, మానేయ్య గౌడ్, నాగేంద్ర (నాని), హనుమంతరెడ్డి, ప్రకాష్, సూర్యప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

24 medak 2 f_Layout 1 23-02-2025 22:08 Page 1



## అయోధ్య బాలరాముడుని దర్శించిన రాయికోడ్ మండలం బీఆర్ఎస్ పార్టీ యువనాయకుడు దాడువై పవన్ కుమార్ తాజా మాజీ సర్పంచ్ లక్ష్మి &అనిల్ కుమార్



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ : కుంభమేళాకు వచ్చిన ప్రజలు, అయోధ్య బాలరాముడి ముద్దడినా సౌభాగ్య నగరి అయోధ్య దర్శనానికి పెద్దసంఖ్యలో భక్తులు తరలివేళ్ళుతున్నారు అని బీఆర్ఎస్ పార్టీ యువనాయకుడు. పవన్ కుమార్ అన్నారు. రామ జన్మభూమి తీర్థక్షేత్రం ఎలాంటి నిర్వహణ లోపాలు తలెత్తకుండా ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం భారీ ఏర్పాట్లు చేసిందని అని అన్నారు. రామ మందిరం ప్రారంభోత్సవం తర్వాత తొలిసారి కుంభమేళా జరుగుతుడడం విశేషం. ఉత్తరప్రదేశ్ లోని ప్రముఖ పుణ్యక్షేత్రం అయోధ్య. నిత్యం లక్షలాది మంది యాత్రికులు తరలివేళ్ళుతున్నారు. అయోధ్యలో నూతనంగా నిర్మించిన రామ మందిరాన్ని సందర్శిస్తున్నారు. రామ్ లల్లాతో పాటు హనుమాన్ గర్హా ఆలయన్ని సందర్శిస్తున్నారు. ఇక భక్తులు అధిక సంఖ్యలో వస్తుండటంతో అయోధ్య శ్రీరామ జన్మభూమి దర్శన మార్గం రద్దీగా మారింది అని రాయికోడ్ మండలం బీఆర్ఎస్ యువనాయకుడు. దాడువై పవన్ కుమార్ తెలియజేసారు. అయోధ్య రాముడిని దర్శించిన వారిలో తాజా మాజీ సర్పంచ్ లక్ష్మి %ఉ% అనిల్ కుమార్. సంగమేశ్వర్. గంగాధర్. సంతోష్. నాగశెట్టి. ఆనంద్ కుమార్ తదితరులు ఉన్నారు.

## ఆస్తిపన్నుబకాయిలు వెంటనే చెల్లించండి : మున్సిపల్ కమిషనర్.సంగారెడ్డి

రామచంద్రపురం మేజర్ న్యూస్ : తెల్లాపూర్ పురపాలక సంఘం పట్టణ పరిధిలో గల మై హోమ్ అంకుర విల్లాస్ లో ఆదివారం నాడు మున్సిపల్ కమిషనర్ సంగారెడ్డి విల్లాల యజమానులతో ఆస్తి పన్ను మరియు ఇతర అంశాలపై సమావేశం ఏర్పాటు చేసి 2024 -25 ఆర్థిక సంవత్సరం ఆస్తి పన్నును వెంటనే చెల్లించి పట్టణాభివృద్ధికి సహకరించాలని కోరారు. పన్ను చెల్లించడంలో ఆలస్యం అయితే పెనాల్టీతో చెల్లించవలసి ఉంటుందని, గత సంవత్సరం బకాయిలు మరియు ప్రస్తుత సంవత్సరం పన్నులు సకాలంలో చెల్లించాలని, ఆలస్యంగా చెల్లించిన వారికి వడ్డీ పై వడ్డీ భారం పడుతుందని తెలియజేసినారు. మరియు ఇంటి యజమానులు వారి మీయొక్క ఇంటి వివరాలు రికార్డులలో ఆస్తి పన్నులలో తేడాలు ఉన్నా , పేర్లు తప్పు గా నమోదు కాబడిన , ఇంటి నెంబర్లు తప్పుగా నమోదైన సరిదిద్దుకొను అవకాశం ఉన్నదని పలు అంశాలపై వివరంగా తెలియజేసినారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్

2024-25 ఆర్థిక సంవత్సరంలో 100% ఇంటి పన్నులు వసూలు లక్ష్యంగా మున్సిపల్ సిబ్బంది అందరము కృషి చేస్తున్నామని కావున పట్టణ ప్రజలందరూ సకాలంలో ఇంటి పన్నులు చెల్లించి పట్టణాభివృద్ధికి తోడ్పడాలని ఇంటి పన్నులు, ట్రేడ్ లైసెన్సులు సంబంధిత బిల్ కలెక్టర్ కు గాని ఆన్లైన్ లో గాని, మున్సిపల్ ఆఫీసులో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్ లో గాని చెల్లించి రసీదు పొందగలరని కోరినారు ఇట్టి అవగాహన సమావేశంలో మై హోమ్ అంకుర అధ్యక్ష కార్యదర్శులు అసోసియేషన్ ప్రతినిధులు, మున్సిపల్ ఆర్ ఓ వెంకటరామయ్య, కంప్యూటర్ ఆపరేటర్ అశోక్, బిల్ కలెక్టర్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## షాడో మాజీ సర్పంచులు?

**- పాత బిల్లులు రావాలంటు గ్రామాల్లో అధికారం చెలాయింపు?**

**- తాము చెప్పిందే వినాలంటూ అధికారులపై ఒత్తిడి?**

**- అధికార కాంగ్రెస్ పార్టీ అయినా టిఆర్ఎస్ మాజీ సర్పంచులదే హ వా?**

కొండాపూర్ మేజర్ న్యూస్: సర్పంచుల పదవీకాలం ముగిసి సంవత్సరం గడిచిన ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతున్న ఇప్పటికీ చాలామంది మాజీ సర్పంచులు షాడో సర్పంచులుగా వ్యవహరించడం గ్రామాలలోని ప్రజలకు ఆశ్చర్యం కలిగిస్తుంది. కొంతమంది మాజీ సర్పంచులు అయితే ఇప్పటికి తామే సర్పంచ్ లము అన్నట్టుగా వ్యవహరిస్తూ తాము చెప్పింది అధికారులు వినాలంటూ మళ్లీ స్థానిక సంస్థల ఎన్నికలు వస్తే రిజర్వేషన్లు అనుకూలిస్తే తామే మళ్లీ అవుతామని గత ఐదు సంవత్సరాల నుండి అధికారన్ని ఆస్వాదించి తమకున్న పలుకుబడితో గ్రామస్థాయిలో పనిచేస్తున్న సిబ్బంది, అధికారులపై తమ పలుకుబడినీ కొనసాగిస్తున్నారు. అధికారిక కార్యక్రమాలకు అధికారులు ఆహ్వానిస్తే ప్రోటోకాల్ కాల్ పాటించకుండా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. గతంలో బి ఆర్ ఎస్ పార్టీ అధికారంలో ఉ ఒడడంతో ఎక్కువ మంది సర్పంచులు బి ఆర్ ఎస్ లోనే కొనసాగారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి

సంవత్సరం గడుస్తున్న గ్రామాల్లో మాత్రం ప్రతిపక్ష బి ఆర్ ఎస్ మాజీ సర్పంచుల హ వా నే కొనసాగుతోందని ప్రజలు చర్చించుకుంటున్నారు. అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు గ్రామాల్లో పట్టు సాధించాలంటే ప్రత్యేక అధికారులు గ్రామాలను ఎప్పటికప్పుడు పర్యటించి అధికారిక కార్యక్రమాలలో వారిని భాగస్వాములు చేయాలి. అప్పుడే కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన వారందరికీ అందుతాయని ప్రజలు కోరుకుంటున్నాం.

## జడ్ చెరువు తాండ చెరువుకు రక్షణ కల్పించాలని

### పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన మత్స్యకారులు

రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల పరిధిలోని బచ్చురాజు పల్లి గ్రామానికి చెందిన మత్స్యకారులు(ముదిరాజ్) తమకు సంబంధించిన జెడ్ చెరువు తాండ లోని చెరువులో చేపలు పడుతున్నారని స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మత్స్యకారుల రాష్ట్ర సంఘం అధ్యక్షులు వెంకటేష్ మాట్లాడుతూ జడ్ చెరువు తండాలో గ్రామానికి చెందిన రామావత్ రాజు,రమావత్ రామోజీ,రమావత్ శ్రీనివాస్, లు చెరువులో వలలు వేసి చేపలు పట్టుకోవడం జరుగుతుందని ఆవేదన గురయ్యారు. గతంలో కూడా ఇదేవిధంగా చేపలు పట్టుకొనగా పెద్దల సమక్షంలో మందలించిన మళ్లీ చేపలు పట్టడం మారడం లేదని ఇట్టి వ్యక్తులపై కఠినంగా చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్యకారులు( ముదిరాజ్) సంఘ సభ్యులుదురుగొల్ల రాజు, స్వామి, మల్లేశం, శ్రీనివాస్, రవి, లింగం, మల్లయ్య, చెంద్రం, బాలయ్య, శంకర్, ముత్తయ్య, సాయిలు, మహేష్, యాదగిరి, ఎల్లం,చంద్రశేఖర్,తదితరులు పాల్గొన్నారు.



## శివాలయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి

కల్హేర్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం లోని కల్హేర్ మండలం రాపర్తి గ్రామంలో శివాలయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆదివారం పాల్గొనీ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించిన నారాయణఖేడ్ ప్రజలు ఎల్లప్పుడూ బాగుండాలని ఆ భగవంతుని కోరుకున్న మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారి కూతురు యువ నాయకురాలు శ్రేయ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట గ్రామ తాజా మాజీ సర్పంచ్ శ్యామ్, మాజీ ఎంపీపీ మల్లేశం, సాయిబాబాగౌడ్, రాములు, హనుమాన్లు, రాములు గ్రామ ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

### మర్క్యూక్ గ్రామం ఎంపీటీసీ చైతన్య శంకర్ రెడ్డి



మర్క్యూక్ మేజర్ న్యూస్ : మర్క్యూక్ గ్రామానికి చెందిన మంగలి రాములు అనారోగ్యంతో ఆదివారం ఉదయం మృతి చెందడం జరిగిన విషయం తెలుసుకున్న మర్క్యూక్ మండల్ మాజీ ఎంపీటీసీ చైతన్య శంకర్ రెడ్డి భారతీ-య జనతా పార్టీ నాయకులతో కలిసి 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది.వారితో పాటు పుట్ట ఆంజనేయులు,గడ్డం నగేష్,బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ నాయకుల ప్రచారం



బెజ్జంకి,సూర్యన్యూస్: కరీంనగర్,మెదక్,అదిలాబాద్, నిజామాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎమ్మెల్సీ అభ్యర్థిగా నరేందర్ రెడ్డిని గెలిపించాలని యూత్ కాంగ్రెస్ నాయకులు కోరారు.ఆదివారం మండలంలోని ముత్తన్నపేట,నర్సింహులపల్లి గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సందీప్,ఏఎంసి డైరెక్టర్ మచ్చకుమార్,నాయకులు బండోజు సత్యం,కుంట హరికృష్ణ,స్వామి,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కిడ్నీ వ్యాది తో వ్యక్తి మృతి



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల పరిధిలోని కల్వకుంట గ్రామానికి చెందిన బురాని యాదగిరి కొంతకాలంగా కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నారు ఈ మేరకు ఆదివారం మృతి చెందాడు మృతుడు నార్లాపూర్ గ్రామంలో బ్రాంచ్ పోస్ట్మాన్ గా పనిచేస్తున్నాడు మృతుని అంత్యక్రియల నిమిత్తం తోటి తపాల సిబ్బంది 10000 రూపాయలను బాధిత కుటుంబసభ్యులకు అందజేశారు.



# బసవలింగేశ్వర విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ,జిఎంఆర్ స్థానిక నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని శ్రీరామ్ నగర్ కాలనీలో బసవలింగేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి.ఉత్సవాల్లో ఆదివారం మూడవరోజు నిర్వహించిన శ్రీ బసవలింగేశ్వర స్వామి విగ్ర ప్రతిష్టాపన కార్యక్రమంలో పటాన్చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ భక్తి భావం పెంపొందించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే ను, స్థానిక నాయకులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు ఉత్సవ కమిటీ సభ్యులు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి కొలన్ బాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ కోలాన్ రవీందర్ రెడ్డి, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు వి. హనుమంత్ రెడ్డి, సాయి కిరణ్ రెడ్డి, శ్రీకాంత్ యాదవ్, సతీష్, బీరప్ప యాదవ్, నాయకులు పుండరీకం, మాజీ వార్డ్ మెంబర్ శారదా, మాజీ వార్డ్ మెంబర్ టి. భాస్కర్, ఆలయ కమిటీ సభ్యులు, కాటారం చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# కొండపాక రుద్రేశ్వరాలయం లో వార్షిక బ్రహ్మోత్సవాలు ఉత్సవాలకు ముస్తాబైన దేవాలయం



కొండపాక మేజర్ న్యూస్: తెలంగాణ ప్రాంతం ఆలయాలకు ప్రసిద్ధి. వందల సంవత్సరాల చరిత్ర కలిగిన దేవాలయాల్లో ప్రతి ఏటా ఏదో రకమైన ఉత్సవాలు బ్రహ్మోత్సవాలు ఇప్పటికీ జరుగుతున్నాయి. వందల సంవత్సరాల చరిత్ర కలిగిన రుద్రేశ్వరాలయం లో వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 25 నుంచి 27 వరకు మూడు రోజుల పాటు ఉత్సవాలు వైభవోపేతంగా జరుగుతాయి. మంగళవారం రోజున వార్షిక బ్రహ్మోత్సవాలు గురు మదనానంద సరస్వతీ పీఠం పీఠాధిపతి మాధవానంద సరస్వతి స్వామి అంకురార్పణ చేసి ఉత్సవాలను ప్రారంభిస్తారు. అలాగే మహాన్యాస పూర్వక శత రుద్రాభిషేకం జరుగుతుంది. శుక్రవారం మహా శివరాత్రి మహోత్సవం సందర్భంగా ఉదయం 6 గంటల నుంచి రుద్రేశ్వరుడికి సంతత ధార మహాభిషేకం, రుద్ర హవనం, సహస్ర లింగార్చన, సహస్ర దీపాలంకరణ, స్వామివారి సేవ రాత్రి లింగోద్భవ కాలంలో పార్వతీ పరమేశ్వరుల కల్యాణోత్సవం జరుగుతాయి. ఉత్సవాల ముగింపు రోజైన గురువారం ప్రత్యేక అభిషేకం, అర్చన, సహస్ర ఘటాభిషేకం, బ్రహ్మోత్సవాల సమాపనోత్సవం అనంతరం అన్నదాన కార్యక్రమాలు జరుగుతాయి. ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఉత్సవాల్లో పాల్గొని స్వామివారి కృపకు పాల్గొనాలని కోరారు.

# పట్టభద్రుల బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించండి



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట పట్టణంలో ఆదివారం జరిగిన వివాహ వేడుకకు మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పట్టభద్రుల టీచర్ల ఎమ్మెల్సీ బిజెపి అభ్యర్థి అంజి రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. పట్టభద్రులు విలువైన ఓటును వృధా చేయకుండా అభివృద్ధినీ సాధించే వారికి ఓటు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ మురళి యాదవ్, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు గుత్తి శ్రీనివాస్, మెదక్ పార్లమెంట్ కన్వీనర్ కోవూరు సంగమేశ్వర్, జిల్లా జనరల్ సెక్రెటరీ ఓదెల మాణిక్ రావు, శ్రీశైలం యాదవ్, పోల వెంకటేశం, శ్రీకాంత్ రాజ్ బిజెపి జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మరక్షణకు కరాటే తప్పనిసరి




సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సంగారెడ్డి పట్టణంలోని బాదర్ గార్డెన్స్ లో ఎస్ఆర్బి కప్ 2వ ఓపెన్ నేషనల్ కుంగ్ఫు, కరాటే ఛాంపియన్ షిప్ 2025 పోటీలను ఆదివారం నాడు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు ముఖ్య అతిథిగా హాజరై కరాటే లో ప్రతిభ కనబర్చిన విద్యార్థిని విద్యార్థులకు గోల్డ్, సిల్వర్, బ్రాంజ్ మెడల్స్ ను అందజేశారు. ఈ సందర్భంగా పులిమామిడి రాజు మాట్లాడుతూ ఎస్ఆర్బి కప్ 2వ ఛాంపియన్ షిప్ కార్యక్రమాన్ని సంగారెడ్డి పట్టణంలో నిర్వహించినందుకు తనకు చాలా సంతోషంగా ఉందన్నారు. వివిధ మారుమూల గ్రామాల నుండి మరియు పట్టణాల నుండి, ఇతర రాష్ట్రాల నుండి విచ్చేసిన విద్యార్థిని, విద్యార్థులు కనబర్చిన ప్రతిభను చూసి వారిని అభినందించారు. నేటి కాలంలో పురుషులతో సమానంగా మహిళలు కూడా వారి ఆత్మరక్షణ కొరకు కరాటే నేర్చుకోవాలని, వారికి ఈ శిక్షణ ఎంతగానో తోడ్పడుతుందన్నారు. ఇంత చక్కటి విద్యను అందిస్తున్నటువంటి మాస్టర్లందరినీ సభాముఖంగా అభినందించారు. ఈ కార్యక్రమం అలిమాస్టర్, శంకర్ మాస్టర్, ఎన్. పోచయ్య మాస్టర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పోచయ్య మాస్టర్ మాట్లాడుతూ మేము కరాటే టోర్నమెంట్లు నిర్వహించినప్పుడల్లా పులిమామిడి రాజు సహాయ సహకారాలు మాకు అందుతున్నాయని, రాజు అనే పేరుకు రారాజుగా వారి సేవలను మాకే కాకుండా నియోజకవర్గ ప్రజలకు అందిస్తున్నారని ఈ సందర్భంగా తెలియజేశారు. తదుపరి ఇంటర్ నేషనల్ కరాటే కార్యక్రమానికి తన వంతు సహాయాన్ని అందించినటువంటి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులి మామిడి రాజును శాలువాతో ఘనంగా సన్మానించి, చిరు జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాస్టర్లు సాజీద్, చందర్, కన్నా గౌడ్, మల్లేష్, సాయి కన్నన్, అశోక్, మల్లేష్ ముదిరాజ్, పిట్టల రమేష్, బగిలి విష్ణు, తాలెల్మ రాము, సోమ శంకర్ మరియు పి.ఎం.ఆర్. యువసేన నాయకులు పాల్గొన్నారు.

## యువతి వివాహానికి ఆర్థిక సాయం



మద్దూర్/మేజర్ న్యూస్: మండలంలోని బైరాన్ పల్లి గ్రామానికి చెందిన బొడికే స్వామి గత కొన్ని రోజుల క్రితం ప్రమాదవశాత్తు మృతి చెందాడు. ఆదివారం మృతుడి పెద్ద కుమార్తె శిరీష వివాహం జరుగుతున్న సందర్భంగా స్వామితో పాటు 1990-1991 సంవత్సరం వరకు పదవ తరగతి చదువుకున్న స్నేహితులు చేతోడుగా నిలుస్తూ తమవంతగా 41 వేల రూపాయలను తమ కుటుంబ సభ్యులకు అందజేసి అండగా నిలిచారు. తమ నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన చిన్ననాటి స్నేహితులకు కుటుంబ సభ్యులు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు వేల్పుల ప్రకాశం, సుధాకర్, ప్రభాకర్, రాజిరెడ్డి, యాదిరెడ్డి, జి రాజు, కనకయ్య, శంకర్, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు



మద్దూర్/మేజర్ న్యూస్: మండలంలోని బెక్కల్ శ్రీ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఆదివారం అగ్నిగుండ ప్రవేశం తో ఘనంగా ముగిసాయి. 15 రోజులుగా సాగిన బ్రహ్మోత్సవాలకు ఆయా గ్రామాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి స్వామివారిని దర్శించుకొని మొక్కలు చెల్లించుకున్నారు. నేడు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అగ్నిగుండ ప్రవేశాన్ని నిర్వహించి బ్రహ్మోత్సవాలను ముగించారు. ఈ బ్రహ్మోత్సవాలకు సహకరించిన అధికారులకు ప్రజలకు గ్రామస్తులకు ఆలయ కమిటీ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు ఆలయ కమిటీ చైర్మన్ డైరెక్టర్లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కాలభైరవ స్వామి విగ్రహాప్రతిష్ఠలో ముఖ్య అతిథిగా పాల్గొన్న

### బి.ఆర్.యస్ పార్టీ నాయకులు గోనేపల్లి సంజీవరెడ్డి



దుబ్బాక సూర్యమేజర్ న్యూస్: నియోజక వర్గ పరిధిలోని తోగుట మండల పరిధిలోని గుడికందుల గ్రామంలో శ్రీ కాలభైరవ స్వామి ఆలయ నిర్మాణానికి గోనేపల్లి సంజీవరెడ్డి 61000 అర-వై ఒక్క వేయి రూపాయలు విరాళంగా దేవాలయానికి అందజేశారు. ఈ సందర్బంగా గుడికందుల గ్రామం గోనేపల్లి సంజీవరెడ్డి అమ్మమ్మ గారి ఊరు అయినందున చిన్ననాటి మిత్రులను ఆదివారం రోజు విగ్రహప్రతిష్ట కార్యక్రమంలో ఆప్యాయంగా కలుసుకున్నారు. విగ్రహ ప్రతిష్ఠ అనంతరం ఆలయ కమిటీ వారు గోనెపల్లి సంజీవరెడ్డిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రైతు బీమా ఓచర్ ను అందజేసిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి

నిజాంపేట్ మేజర్ న్యూస్: నారాయణఖేడ్ నియోజకవర్గం లోని నిజాంపేట్ మండల్ బాచేపల్లి గ్రామానికి చెందిన కర్రే లచ్చవ్వ ఇటీవల మారనిచినందున వారికి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశ పెట్టిన రైతు బీమా పథకం ద్వారా వచ్చిన 5 లక్షల రూపాయల ఓచర్ ను ఆదివారం బాధితుడుకి సాయిలు కి అందజేసిన ఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు రాష్ట్రంలోని పట్టాదారు పాసుబుక్కు కలిగిన ఏ ఒక్క రైతు కూడా వివిధ కారణాలతో చనిపోయినచో వారి కుటుంబానికి బాసటగా నిలవడానికి వారిని ఆదుకోవడానికి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పథకం రైతుబీమా దీని ద్వారా మాన నారాయణఖేడ్ నియోజకవర్గంలో అనేక మంది రైతులకు వారి కుటుంబాలకు బాసటగా నిలిచిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి కూతురు యువ నాయకురాలు మహారెడ్డి శ్రేయ రెడ్డి, మాజీ సర్పంచ్ బాపు సెట్, మండల రైతు బంధు అధ్యక్షులు దుర్గారెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ సంగారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ అంజిరెడ్డి, మాజీ సర్పంచ్



సంగయ్య, శ్రీనివాస్ రెడ్డి, ఈశ్వర్ సంగయ్య, వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థికి మద్దతుగా ప్రచారం



బెజ్జంకి,సూర్యన్యూస్: కరీంనగర్,మెదక్,అదిలాబాద్, నిజామాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కాంగ్రెస్ నాయకులు కోరారు. నరేందర్ రెడ్డికి మద్దతుగా ఆదివారం మండలంలోని దాచారం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.మండలాధ్యక్షుడు ముక్కిసరత్నాకర్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్,ఏఎంసీ వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,కర్రావుల సందీప్,బైర సంతోష్,రాజమల్లు, సంతోష్,మహేందర్,లింగం,మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

## సెయింట్ ఆంథోనీస్ పాఠశాలలో ఘనంగా ముగిసిన 25 వసంతాల రజతోత్సవ వేడుకలు

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి: శాంతినగర్లోని సెయింట్ ఆంథోనీస్ పాఠశాలలో 25 వసంతాల రజతోత్సవ వేడుకలు మూడో రోజైన శనివారం నాడు ఘనంగా నిర్వహించారు.కార్యక్రమాన్ని చిన్నారుల స్వాగత నృత్యంతో ప్రారంభించగా, ముఖ్య అతిథులుగా విచ్చేసిన కృష్ణ భాగవతుల, సుదీర్ ఖాన్, సెయింట్ ఆంథోనీస్ విద్యా సంస్థల అధినేత ఈ. సలోమోన్ రెడ్డి, డైరెక్టర్ ఈ. విజయ్ కుమార్ రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ మరియు ప్రధానోపాధ్యాయురాలు ఈ. అరుణా రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ హెడ్ ఈ. జయబాల రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ఎల్. ప్రదీప్ కుమార్, సెయింట్ ఆంథోనీస్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఈ. జ్యోతి రెడ్డి లు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.5వ తరగతి నుండి 8వ తరగతి వరకు విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను విశేషంగా అలరించాయి. శోధించు సాధించు అనే అంశంపై ప్రదర్శించిన సందేశాత్మక స్కిట్ విద్యార్థులకు మార్గదర్శకంగా నిలిచింది. వివిధ నృత్య ప్రదర్శనలు, జీవిత కథా రూపకాలు మంత్రముగ్ధులను చేశాయి.సెయింట్ ఆంథోనీస్ పాఠశాల



ప్రారంభం నుండి 25 సంవత్సరాలుగా సేవలందిస్తున్న ప్రతి ఒక్కరికీ సర్వీస్ అవార్డులు ప్రదానం చేశారు. ఈ వేడుకల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఆర్వో ప్లాంట్ మరమ్మతులకు చర్యలు

జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండల కేంద్రంలోని హెటిరో పరిశ్రమ సహకారంతో కొనసాగుతున్న ఆర్వో ప్లాంట్ ను పరిశ్రమ హెచ్ఆర్ భాస్కర్ రెడ్డి ఆదివారం పరిశీలించారు. గత 20 రోజులుగా ఆర్వో ప్లాంట్ మరమ్మతులకు గురైందని తెలుసుకొని ప్లాంటును పరిశీలించడం జరిగిందన్నారు. అదేవిధంగా భవనపు స్లాబ్ పెచ్చులు ఊడిపోవడం గమనించారని తెలిపారు. ప్లాంట్ మరమ్మతులకు రెండు రోజుల్లో పనులు ప్రారంభిస్తామన్నారు. మరమత్తు పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు సురక్షితమైన నీరు అందిస్తామన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు చిట్కుల వెంకటేష్, ప్లాంట్ ఆపరేటర్ యాదయ్య పాల్గొన్నారు.





## మాదారం నుంచి ఇరుముడులతో శ్రీశైలం తరలిన శివ స్వాములు

జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండలం గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని మాదారం గ్రామంలో ఆదివారం శివ నామస్మరణ మారుమోగింది. గత 41 రోజులుగా మండల దీక్షలు నియమ నిష్ఠలతో చేపట్టిన శివ స్వాములు గురు స్వామి సురేందర్ గౌడ్ ఆధ్వర్యంలో ఇరుముడులు కట్టుకొని శ్రీశైల మల్లికార్జున స్వామి పుణ్యక్షేత్రానికి పాదయాత్రగా తరలి వెళ్లారు. గ్రామంలోని శివాలయంలో కుటుంబ సభ్యులు గ్రామస్తుల సమక్షంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఇరుముడులను ధరించారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల.చంద్రశేఖర్ రెడ్డి



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని సిర్గాపూర్ మండల్ సంగం గ్రామనికి చెందిన మత్తమల్ల పెంటయ్య కుమారుడి వివాహ వేడుకల్లో ఆదివారం పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల.చంద్రశేఖర్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ ఎంపీపీ మాధవరావు పాటిల్ మాజీ సర్పంచ్ ఈశ్వరప్ప యువ నాయకులు జ్ఞానేశ్వర్ తుకారాం పెంటన్న నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## సంపులో పడి వ్యక్తి మృతి

జిన్నారం మేజర్ న్యూస్:ప్రమాదవశాత్తు సంపులో పడి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన బొల్లారం మున్సిపల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గడ్డపోతారం మున్సిపాలిటీలో చోటుచేసుకుంది.సీఐ ఎం.రవీందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... స్థానిక తెలంగాణ కాలనీలో నివసించే ఒడిశా రాష్ట్రానికి చెందిన బీజు కార్సేల్ (22) ఓ పరిశ్రమలో సూపర్వైజర్ గా పని పనిచేస్తున్నాడు. ఈనెల 22వ తేదీన రాత్రి ప్రమాదవశాత్తు ఇంటి ముందున్న వాటర్ సంపులో పడి మృతి చెందాడు. తండ్రి థాబీర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సిఐ తెలిపారు.

## శ్రీ శ్రీ బసవేశ్వరా విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాల్లో పాల్గొన్న బీరప్ప కాలనీవాసులు స్థానిక నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని శ్రీరామ్ నగర్ కాలనీలో బసవేశ్వరా స్వామి విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో ఆదివారం మూడవరోజు నిర్వహించిన శ్రీ బసవేశ్వర్ స్వామి విగ్ర ప్రతిష్టాపన కార్యక్రమంలో స్థానిక నాయకులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. కమిటీ సభ్యులు మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ భక్తి భావం పెంపొందించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు స్థానిక నాయకులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు ఉత్సవ కమిటీ సభ్యులు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో , మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, , బసవరాజ్, రాజు, రమేష్,శ్రీనివాస్, కమిటీ సభ్యులు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రశాంతంగా వి టి జి సెట్ ప్రవేశ పరీక్ష

మునిపల్లి మేజర్ న్యూస్: మండల పరిధిలోని బుదేరా చౌరస్తాలో గల మహిళ డిగ్రీ కళాశాలలో ఆదివారం నిర్వహించిన విటిజి సెట్ ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. పరీక్ష రాసేందుకు మొత్తం261 మంది విద్యార్థులు దరఖాస్తులు చేసుకోగా అందులో 245 మంది విద్యార్థులు హాజరై పరీక్ష రాశారు. 93.86 హాజరు శాతంగా నమోదైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ బి.మాధవి తెలిపారు.

# విజయవంతంగా ముగిసిన ఈ బాహా సే ఇండియా 2025 బగ్గీల ఫైనల్ పోటీలు

నర్సాపూర్ సూర్యా మేజర్ న్యూస్ : నర్సాపూర్ పట్టణ సమీపంలోని బి వి ఆర్ ఐ టి కళాశాలలో ఈ బాహా సే ఇండియా 2025 యొక్క నాల్గవ రోజు కార్యక్రమానికి ముఖ్య అతిథి గా శ్రీ ప్రొఫెసర్ డాక్టర్ వి. బాలకిష్ట రెడ్డి, చైర్మన్, తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి, టీజీ సిహెచ్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ భారతదేశంలో మంచి యువ జనాభా ఉంది మరియు వారు ఎలక్ట్రిక్ ఆటోమోటివ్ & సెమీకండక్టర్ తయారీలో ఆవిష్కరణకు ఉన్నాయని యువ ప్రతిభకు భారతదేశంలో చాలా అద్భుతమైన ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని తెలియపరిచారు ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులకు ఆచరణాత్మకంగా అందేలా చేయూతనిస్తాయని చెప్పారు. గౌరవ అతిథి శ్రీ సుఖ్మల్ జైన్, డైరెక్టర్ ఆఫ్ మార్కెటింగ్, భారత్ పెట్రోలియం









కార్పొరేషన్ లిమిటెడ్ పాల్గొన్నారు. మాట్లాడుతూ బాహా విష్టితఃను వివరించారు. గౌరవ అతిథి, మిస్టర్ సుఖ్మల్ జైన్ ప్రేక్షకులను ఉద్దేశించి మాట్లాడుతూ BPCL మా అసోసియేషన్ ద్వారా తదుపరి తరం ఆవిష్కర్తలకు చేయూత నిస్తామని చెప్పారు. రవిచంద్రన్ రాజగోపాల్, వైస్ చైర్మన్, శ్రీవిష్ణ ఎడ్యుకేషనల్ సొసైటీ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ తమ కళాశాలల్లో ఇటువంటి పోటీలకు నాంది పలుకుతూ దక్షిణ భారత్ దేశంలో రెండో సారి నిర్వహిచే అవకాశం మాకు దక్కినందుకు గర్వగా ఇటువంటివాటిని ఎల్లపుడు విద్యార్థులకు తరగతి గది అవతల పాఠ్యంశలను నేర్చుకొనేందుకు కృషి చేస్తామని చెప్పారు. బి వి రాజు ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ టెక్నాలజీ లకు మరు పేరుగా ఇంజనీరింగ్ విద్యానందు ఎల్లపుడు ముందు ఉంటుందని చెప్పినారు. శ్రీ బాల్రాజ్ సుబ్రమణియం, ఆర్గనైజింగ్ కమిటీ చైర్మన్, బాహా సే ఇండియా పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ బాహా ఎలా విద్యార్థులకు ఉపయోగపడుతున్నది చెప్పారు . శ్రీ రామనాథన్ , మేనేజింగ్ డైరెక్టర్, ఆటోమోటివ్ టెస్ట్ సిస్టమ్స్ వారు మాట్లాడుతూ టెక్నాలజీ అప్లికేషన్స్ గురుంచి చెప్పారు. 2007లో ప్రారంభమైనప్పటి నుండి, బాహా సే ఇండియా సింగిల్-కేటగిరీ ఈవెంట్ నుండి బహుళ-కేటగిరీకి పెరిగింది. ఈ బాహా సే ఇండియా యొక్క 10 అద్భుతమైన సంవత్సరాలు ఈ సంవత్సరం సాక్షిగా ప్రత్యేకమైనవి బాహా సే ఇండియా ఈవెంట్ చరిత్రలో జట్ల గరిష్ట భాగస్వామ్యం. థీమ్ “ఫ్యూజన్ 4 ఫ్యూచర్” సాంకేతికత, వైవిధ్యం, స్థిరత్వం మరియు కనెక్టివిటీ యొక్క ప్రధాన స్తంభాలపై నిలుస్తుంది. mBAJA (IC ఇంజిన్), eBAJA(ఎలక్ట్రిక్), hBAJA (HCNG) మరియు aBAJA (స్వయంప్రతిపత్తి). ఈ సీజన్ నిజంగా ఈ విలువలను ప్రతిబింబిస్తుంది, నాలుగు-రోజుల ఈవెంట్ ప్రదర్శనగా నిలిచింది. అన్ని జట్ల విద్యార్థులను, పూర్వ విద్యార్థుల కమిటీలను, సాంకేతిక బృందలను, న్యాయమూర్తులను కలసి ఈవెంట్ గురుంచి వాటి ప్రముఖతను ఉద్యోగ అవకాశాలు ప్రస్తుత ఆటోమోటివ్ ఈ ఎలక్ట్రికల్ వెహికల్స్ గురుంచి తన అనుభవాలను విద్యార్థులతో కలసి పంచుకొని అభినందనలు తెలిపారు. అనంతరం డైనమిక్ ఈవెంట్లను ప్రారంబించారు.

- 85 జట్ల నమోదుతో ప్రారంభమైన ఈ బాహా సే ఇండియా 2025 యొక్క నాలుగు రోజుల ఉత్కంఠభరితమైన, ఉత్తేజకరమైన ప్రయాణం చివరి రోజు ఆదివారంతో ముగిసింది. భారతదేశం యొక్క ఎలక్ట్రిక్ మొబిలిటీలో మరో మైలురాయిని గుర్తు చేస్తూ ఈరోజు ఉత్కంఠభరితమైన బగ్గీల పోటీలకు వేదికగా శ్రీ విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ కాలేజీ అయినా బి వీ రాజు ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ వేదికగా నిలిచిందిజట్లలో చాలా మంది ఎదురుచూస్తున్న ఎండ్యూరెన్స్ ఈవెంట్ ఈ రోజు యొక్క ముఖ్యాంశం.
- 51 బృందాలు సాంకేతిక తనిఖీని విజయవంతంగా క్లియర్ చేశాయి, వాటిలో 44 జట్లు మునుపటి కఠినమైన సవాళ్లను ఎదుర్కొని ఈవెంట్ యొక్క చివరి దశకు అర్హత సాధించాయి. పోటీలో 44 జట్లకు 4వ రోజున 4-గంటల ఎండ్యూరెన్స్ నిర్వహించారు.

# మల్లికార్జున స్వామి కళ్యాణం పాల్గొన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి







రామచంద్రపురం మేజర్ న్యూస్ : రామచంద్రపురం మందుముల శ్రీనివాస్ నగర్ కాలనీ లో ఉన్న శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి(మల్లన్న గుడి) ఆలయంలో ఆలయ కమిటీ ద్వారా జరుగుతున్న మల్లన్న జాతర,శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణమహోత్సవంలో కార్యక్రమంలో ఆలయ కమిటీ,కురుమ సంఘం నాయకులతో కలిసి స్థానిక రామచంద్రపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ అద్యక్షతన్లో పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని ప్రత్యేక పూజలు చెయ్యడం జరిగింది.

# ఆత్మలింగేశ్వర విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని శంకరంపేట్ మండల్ పరిధిలోని గొట్టిముక్కుల గ్రామంలో ఆదివారం శ్రీ ఆత్మలింగేశ్వర స్వామి ప్రాణ ప్రతిష్ట మహోత్సవము శ్రీ శివ పంచాయతన నవగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొని అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి హారతి తీసుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి నారాయణఖేడ్ ప్రజలు ఎల్లప్పుడూ బాగుండాలని ఆ భగవంతున్ని కోరుకున్న ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల.సంజీవరెడ్డి తదనంతరం గ్రామ పెద్దలు ఎమ్మెల్యే సంజీవరెడ్డి కి శాలువాతో సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో వారి వెంట నారగౌడ్ పెరుమాళ్ గౌడ్ మరియు గొట్టిముక్కుల గ్రామ ప్రజలు మరియు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.







# నూతన వస్త్రధారణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి



కల్హేర్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని కల్హేర్ మండల్ రాపర్తి గ్రామనికి చెందిన మల్లయ్య కుమార్తె మరియు కుమారుని యొక్క నూతన వస్త్రధారణ మహోత్సవ కార్యక్రమం ఆదివారం జరగగ ఆ యొక్క కార్యక్రమానికి హాజరై ఆ చిన్నారులను ఆశీర్వదించిన శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ ఎంపీపీ మల్లేష్ నారగౌడ్, పెరుమాళ్ గౌడ్ మచ్చేందర్ కల్హేర్ సుదర్శన్ శ్రీకాంత్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ వాల్మీకి మహర్షి విగ్రహ ఆవిష్కరణ మహోత్సవలో పిఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ





కూకట్ పల్లి మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ జన్మభూమి కాలనీ లో వాల్మీకి బోయ కిషన్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రపంచానికి పరమ పవిత్రమైన రామాయణాని వరంగా ఇచ్చిన ఆదికవి శ్రీ శ్రీ శ్రీ వాల్మీకి మహర్షి విగ్రహ ఆవిష్కరణ మహోత్సవ కార్యక్రమంలో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తో కలిసి ముఖ్యఅతిథిగా పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ పాల్గొని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ వాల్మీకి మహర్షి గొప్ప వ్యక్తి అని, సంస్కృత సాహిత్యంలో పేరెన్నికగల కవి అని అన్నారు. రామాయణాన్ని వ్రాశాడు అని, ఈయన్ని సంస్కృతభాషకు ఆదికవిగా గుర్తిస్తారు. రామాయణం భారతీయ వ్మాయంలో ఆదికావ్యంగాను, దానిని సంస్కృతంలో రచించిన వాల్మీకి మహాముని ఆదికవిగాను సుప్రసిద్ధం అని అన్నారు. గొప్ప కవి అని , ఆయన జీవితం ఎంతో మందికి ఆదర్శం అని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో రామగుండం కార్పొరేటర్ అడ్డాల స్వామి, వాల్మీకి ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు రేపల్లె కృష్ణ వాల్మీకి, తెలంగాణ స్టేట్ ప్రధాన కార్యదర్శి జ్యోతి, బోయ నగేష్, బోయ తిమ్మప్ప అభిమానులు, నాయకులు ,కార్యకర్తలు, మహిళలు, కాలనీ వాసులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# లైబ్రరీ స్థలం కబ్జాకు ప్రయత్నిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

### బాపూజీ వచనాలయం పరిరక్షణ పోరాట సమితి కన్వీనర్ కోనేరు సాయికుమార్ డిమాండ్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : నిజామాబాద్ జిల్లా పట్టణ కేంద్రంలో రెండు ఎకరాల విస్తీర్ణంలో ఉన్న బాపూజీ వచనాలయ గ్రంథాలయ స్థలంను కబ్జాకోరులనుంచి కాపాడాలనీ బాపూజీ వచనాలయం పరిరక్షణ పోరాట సమితి కన్వీనర్ కోనేరు సాయికుమార్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆదివారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో మీడియాకు ఆయన మాట్లాడారు. గుర్తింపు లేని గ్రంథాలయ కమిటీ అధ్యక్షులుగా ఉన్నామంటూ భక్తవత్సలం నాయుడు, ఇతర సభ్యులు మీసాల సుధాకర్, గంగాధర్ లు కబ్జాకు పాల్పడుతున్నట్టు తెలిపారు. వందల కోట్ల విలువ చేసే స్థలాన్ని డిజిటల్ లైబ్రరీ పేరిట ఉన్న లైబ్రరీని పడగొట్టేందుకు పూనుకున్నారని అన్నారు. బాపూజీ వచనాల పరిరక్షణ పోరాట సమితి ద్వారా సిపిఐ, సిపిఎం, సిపిఐ ఎంఎల్, సామాజిక దళిత సంఘాలు, విద్యార్థి సంఘాలు మూడు నెలల అడ్డుకునేందుకు పోరాటాలు చేస్తున్నట్లు తెలిపారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ లు ఉన్నత స్థాయిలో విచారణ జరపాలని కోరారు. లేకుంటే దాదాపు 1000 కోట్ల విలువైన ప్రభుత్వ స్థలం కార్పోరేట్ చేతుల్లోకి వెళ్లే అవకాశాలు ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు. ఈ స్థలాన్ని ప్రభుత్వం స్వాధీనం తీసుకొని లైబ్రరీని పునర్ నిర్మించి యువతకు అందుబాటులోకి తేవాలని ఆయన కోరారు.

## అసెంబ్లీ లో ఎస్సి వర్గీకరణ బిల్లు ప్రవేశ పెట్టడానికి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను విరమించుకోవాలి

## మాలమహానాడు డిమాండ్

హైదరాబాద్ / మేజర్ న్యూస్ : ఎస్సి జాబితాలోని 58 కులాకు అన్యాయం చేసి, మాదిగలకు ప్రయోజనం చేకూర్చే విధంగా, వర్గీకరణ బిల్లును రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం మార్చి నెలలో ప్రవేశపెట్టడానికి చేస్తున్న ప్రయత్నం తక్షణమే ప్రభుత్వం విరమించుకోవాలని, మాలమహానాడు జాతీయ అధ్యక్షులు. డా. వి. ఎల్. రాజు, గౌరవ అధ్యక్షులు, సుప్రీం కోర్ట్ న్యాయవాది, వడ్లమూరి కృష్ణ స్వరూప్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, జె ఎన్ రావు డిమాండ్ చేసారు. ఆదివారం మాల మహానాడు కేంద్రం కార్యాలయం లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో వారు మాట్లాడుతూ, రాష్ట్రంలో రాజ్యాంగం నిభంధనలను దిక్కరించి, వర్గీకరణ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ఓటు బ్యాంకు వర్గీకరణ రాజకీయాలను అడ్డుకోవాలని, జాతీయ ఎస్సి కమిషన్ చైర్మన్ కిషోర్ మాక్వాన కు విజ్ఞపన పత్రాన్ని పంపినట్టు, రిజనల్ డైరెక్టర్ కు సైతం లేఖను పంపినట్టు వారు వెల్లడించారు. 338ఆర్టికల్, క్లాజ్ 9 దిక్కరించి వర్గీకరణ చేపడుతున్న కాంగ్రెస్ చర్యలు తీసుకోవాలని భారత రాష్ట్ర పతి కి సిపార్సు చేయాలనీ, స్సి లేఖలో కమిషన్ ను కోరినట్లు వారు తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న వర్గీకరణ చర్యల పై స్టే ఇవ్వాలని కోరుతూ, తెలంగాణ హై కోర్ట్ లో రిట్ పిటిషన్ వేయడం జరిగిందన్నారు. ( %ఞజూ.అశీ%.



3586/2025)ద్వారా న్యాయ పోరాటం చేస్తున్నామన్నారు. ప్రభుత్వ వర్గీకరణ చర్యలకు వ్యతిరేకంగా, రాష్ట్ర వ్యాప్తంగా నిరసన, ఆందోళనా కార్యక్రమాలు చేపట్టాలని పిలుపు నిచ్చారు . ఎస్సి రిజర్వేషన్ ల శాతాన్ని 15నుండి, 20 శాతానికి పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర లో 12వేల బ్యాక్ లాగ్ ప్రభుత్వం ఉద్యోగాలు భర్తీ చేయాలని, ఎస్సి, ఎస్టీ ల సమగ్రాభి వృద్ధికి ఉద్దేశించిన సబ్ ప్లాన్ నిధులను తక్షణమే విడుదల చేయాలనీ వారు డిమాండ్ చేశారు. సమావేశం లో మాలమహానాడు జాతీయ, ఉపాధ్యక్షులు, వల్లం సురేష్, రాష్ట్ర, ప్రధాన కార్యదర్శి, నక్కా దేవేందర్ రావు, గ్రేటర్ అధ్యక్షులు, అక్కిదాసరి రవీంద్రబాబు, తెలంగాణ బేగరి సంక్షేమ సంఘం అధ్యక్షులు, పి. సు చెందర్ తదితరులు పాల్గొన్నారు.

## నెల్లి లక్ష్మీనారాయణకు పద్మశ్రీ అవార్డు ప్రకటించాలి - ముదిరాజ్ సంక్షేమ సమితి నేతల విజ్ఞప్తి




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : తెలంగాణ అమరవీరుల స్మారక స్థూపానికి ఆద్యుడైన నెల్లి లక్ష్మీనారాయణ ముదిరాజ్ కు పద్మశ్రీ అవార్డు ప్రకటించాలని తెలంగాణ ముదిరాజ్ సంక్షేమ సమితి నేతలు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో కన్వీనర్ నారాయణ ముదిరాజ్ ,ప్రధాన కార్యదర్శి నరసింహులు ముదిరాజ్ తో కలిసి రాష్ట్ర అధ్యక్షుడు అల్లదుర్గం సురేష్ ముదిరాజ్ మాట్లాడారు. ముదిరాజులకు రాష్ట్రంలో సరైన గుర్తింపు లభించడం లేదని అన్నారు. బీసీలలో జనాభాపరంగా మొదటి స్థానంలో ఉన్న తమను బీసీ ( డీ) నుంచి బీసీ (ఏ)కు మార్చాలని కోరారు. గన్ పార్కు కు నగర మేయర్ గా సైతం పనిచేసిన నెల్లి లక్ష్మీనారాయణ ముదిరాజ్ పేరును పెట్టాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తమకు విద్య, ఉద్యోగ, రాజకీయ అంశాలలో తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆవేదన చెందారు. ఆదివారం 56వ అమరవీరుల స్మారక స్థూపక శంకుస్థాపన దినోత్సవం పురస్కరించుకొని నెల్లి లక్ష్మీనారాయణకు గన్ పార్క్ వద్ద నివాళులర్పించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ముదిరాజ్ నేతలు కోశాధికారి రమేష్, ఉపాధ్యక్షులు తోట సంజయ్, కార్యవర్గ సభ్యులు రంగి శ్రీనివాస్ ,అజయ్, శ్రీనివాస్, గోపి తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేటర్ రాజ్యలక్ష్మి చొరవతో శరవేగంగా అభివృద్ధి పనులు పూర్తి : ఓం ప్రకాష్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి చొరవతో కాలనీలలో అభివృద్ధి పనులు శరవేగంగా పూర్తి అవు తున్నాయని బీజేపీ వినాయక్ నగర్ డివిజన్ అధ్యక్షుడు ఓం ప్రకాష్ అన్నారు. ఆదివారం వినాయక్ నగర్ డివిజన్ పరిధి లోని దీన్ దయాళ్ నగర్ రోడ్ నంబర్ 5, 6లలో రూ 42 లక్షల అంచనా వ్యయంతో నూతన సీసీ రోడ్డు పనులు ప్రారంభమైనాయి. డివిజన్ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి ఆదేశాల మేరకు, బీజేపీ నాయకులు వర్క్ ఇన్స్పెక్టర్ సాగర్, కాలనీ వాసులతో కలిసి ఈ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఓంప్రకాష్ మాట్లాడుతూ...సీసీ రోడ్ల నిర్మాణంలో నాణ్య త ప్రమాణాలను పాటించాలని సూచించా రు. సాధ్యమైనంత త్వరగా ఈ పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకుని రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు సాయిసురేష్, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు గౌరీ శంకర్, రవీందర్, నవీన్, శ్రీధర్, శ్యామ్, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

### జగదీశ్వర్ గౌడ్‌కు శుభాకాంక్షలు తెలిపిన కూన సత్యం గౌడ్




కూకట్ పల్లి మేజర్ న్యూస్ : గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులుగా శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాదాపూర్ డివిజన్ కార్పొరేటర్ వి.జగదీశ్వర్ గౌడ్ ఎన్నికయ్యారు. సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ కూన సత్యం గౌడ్ , వర్కింగ్ ప్రెసిడెంట్ శిరీష సత్తూర్ లు ఆదివారం ఆయనకు శాలువతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా శిరీష సత్తూర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 10 సంవత్సరాల తర్వాత గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీకిగాను జగదీశ్వర్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నిక చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి జగదీష్ చేసే కృషికి ఎల్లప్పుడూ మా మహిళలు తోడుంటామని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యశ్వంత్, మధు, అనురాధ, గాయత్రి, మణమ్మ, లీల తదితరులు పాల్గొన్నారు.

### సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌లో పెరిగిన డిజిటల్ మోసం కేసులు

హైదరాబాద్, ఫిబ్రవరి 23 : సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్లో 2024 లో డిజిటల్ అరెస్ట్ మోసం కేసుల్లాలో 882 కోట్ల స్థాయికి భారీ మోసాలు పెరిగాయి. 2023 లో 102 కేసుల నుండి ఈ సంవత్సరం 1002 కు పెరిగింది. ఆర్థిక నష్టాలు కూడా రూ. 6 .20కోటల నుండి రూ. 58057 కోట్లకు భారీ మోసాలు జరిగాయి. హైదరాబాద్ లోని హైటెక్ సిటీకి మొత్తం నేరాల కేసులు 64 .88 శతం పెరిగాయి. డిజిటల్ అరెస్ట్ కేసుల్లో భారీ పెరుగుదల తీవ్రమైన సమస్య. హైటెక్ సిటీ, చుట్టూ పక్కల టౌన్షిప్లు మన దేశంలో అత్యంత విద్యావంతులైన వాటిలో ఉన్నప్పటికీ, వారు డిజిటల్ అరెస్ట్ మోసం నుండి సురక్షితం గా లేరు. ప్రధానమంత్రి తన నెల వారి రేడియో చిరునామాలో భారతీయ చట్టంలో డిజిటల్ అరెస్ట్ ఉనికిలో లేదని, ఫోన్ లేదా వీడియో కాల్ ద్వారానా అమలు సంస్థ వ్యక్తిగత వివరాలను ఆకర్షించదు. బాధితుల కోసం, ఫిర్యాదులను ఎక్కడ దాఖలు చేయాలనే దాని గురించి స్పష్టమైన సమాచారం లేక పోవడం ఒక పెద్ద అడ్డంకి సాఫ్ట్వేర్ ఫ్రీడమ్ లా సెంటర్, ఇండియా (ఎస్ ఎఫ్ ఎల్ సి ఇన్ ) సోఫ్ట్వేర్ ఫ్రీడమ్ లా సెంటర్ లీగల్ డైరెక్టర్ ప్రశాంత్ సుగంధం ప్రకారం.. అటువంటి సందర్భాలలో భయంకరమైన పెరుగుదల దైహిక వైఫల్యాలను ప్రతిబింభిస్తుందని లాక్స్ కె వై సి అమలు నుండి ఆలస్యం, పోలీస్ ప్రతిస్థంభన వరకు మరింత పారదర్శకత జవాబుదారీ తనం కోసం పిలుస్తుంది దేశంలోని అన్ని రకాల సైబర్ క్రైమ్ కేసులను ఎదుర్కోవటానికి హోమ్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఇండియన్ సైబర్ కోఆర్డినేషన్ సెంటర్ (ఐ4సి )ను ఏర్పాటు చేసింది. డిజిటల్ అరెస్టుల కేసులలో పెరుగుదల అనుసరించి (ఐ4సి ) ఈ కుంభకోణాన్ని నిర్వహిస్తున్న అనేక ఖాతాలను గుర్తించబడింది.

# భయపెడుతున్న కాలుష్య రక్కసి

**- పరిశ్రమల రసాయన వ్యర్థాలతో భూగర్భ జలాలు కలుషితం - విషంగా మారుతున్న భూగర్భ జలాలు - విచ్చలవిడిగా పరిశ్రమలు - రసాయన వ్యర్థా జలాలు విడుదల - పరిశ్రమలపై కఠిన చర్యలు తీసుకోవాలి : ఐ ఎన్ టి యు సి జిల్లా ఉపాధ్యక్షులు పి.లక్ష్మారెడ్డి**

జిన్నారం మేజర్ న్యూస్:పారిశ్రామిక వాడలో వేసవికాలంలో కూడా పరిశ్రమల రసాయన వ్యర్థా జలాలు పరిశ్రమలకు ఆనుకొని ఉన్న బహిరంగ కాలువలలో , చెరువుకుంటలలో రసాయన వ్యర్థా జలాలు విడుదల యదేచ్ఛగా కొనసాగుతుంది. ప్రతిరోజు రాత్రి సమయంలో తమకు అడిగే నాధుడే లేదని పలు పరిశ్రమల యజమాన్యాలు రెచ్చిపోతున్నారు. జిన్నారం



మండలంలో బొల్లారం, కాజిపల్లి, గడ్డపోతారం పారిశ్రామిక వాడల్లో కొన్ని వందల సంఖ్యలో కెమికల్ పరిశ్రమలు ఉన్నాయి. ఈ పరిశ్రమలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ వ్యర్థా జలాలను గుట్టు చప్పుడు కాకుండా చెరువుకుంటలలో, పరిశ్రమలో బయట ప్రధాన కాలువలలో, జనవాసాల లోకి, బహిరంగ ప్రదేశాల్లోకి విడుదల చేయడం పరిపాటిగా పెట్టుకున్నారు. ఈ క్రమంలో పారిశ్రామిక వాడకు చెందిన స్థానిక ప్రజలు పరిశ్రమలు అవలంబిస్తున్న విధానంపై తీవ్రంగా ధ్వజమెత్తుతున్నారు. ఈ మేరకు సాయంత్రం వేళలో ,అర్ధరాత్రి సమయంలో పరిశ్రమలు వదులుతున్న కాలుష్య రసాయన వ్యర్థాలపై పలుమార్లు పిసీబీ అధికారులకు ఫిర్యాదు చేసిన దాఖలాలు కూడా ఉన్నాయి. కాగా ఆదివారం జిల్లా ఐఎన్టీయూసీ ఉపాధ్యక్షుడు పి.లక్ష్మారెడ్డి కాలుష్యానికి గురవుతున్న ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పి.లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఈ పరిశ్రమలు చేస్తున్న నిర్వాహకంపై దీంతో సమీపంలో ఉన్న గ్రామ ప్రజలు, మున్సిపల్ ప్రజలు అస్వస్థతకు గురై అనారోగ్యం బారిన పడుతున్నారనీ ఆగ్రహం వ్యక్తం చేశారు. పి సి బి యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం పరిస్థితికి మరింత





**పి. లక్ష్మ రెడ్డి ఐ ఎన్ టి యు సి జిల్లా ఉప అధ్యక్షులు**

కారణమన్నారు. ఫిర్యాదులు అందినా కూడా తనిఖీలు చేపట్టకపోవడం శోచనీయమన్నారు. ఉదయం సాయంత్రం వేళల్లో వాయు కాలుష్యంతో ఘాటైన వాసనలు వాతావరణంలోకి విడుదల చేయడంతో ముక్కు పుటలు అదిరేల పరిశ్రమలు యదేచ్ఛగా వదులుతున్నారన్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే మానవ మనుగడ దుర్భారంగా మారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. కాలుష్యానికి కారణమైన పరిశ్రమల యజమాన్యాలను గుర్తించి, విచారణ జరిపి తగువిధంగా కఠిన చర్యలు తీసుకోవాలని పిసిబి అధికారులకు ఆయన విజ్ఞప్తి చేశారు.

# అనుమానాస్పద్థితిలో నిప్పంటించుకుని ఇద్దరు ఆత్మహత్య - మృతుల్లో ఒక పురుషుడు ,ఒక మహిళ

కొండపాక మేజర్ న్యూస్: కొండపాక మండలం తిమ్మారెడ్డిపల్లి గ్రామ శివారులో రాజీవ్ రహదారి పక్కన ఓ వ్యక్తి ఓ మహిళతో పాటు ఒంటిపై కిరోసిన్ పోసుకొని ఆత్మహత్య చేసుకుని మృతి చెందిన సంఘటన శనివారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. కుకునూరుపల్లి ఎస్సై శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం... సిద్దిపేట పట్టణంలోని సాయి విద్యానగర్ కు చెందిన శిరోద్కర్ లక్ష్మి (55) , రంగారెడ్డి జిల్లా , ఘట్కేసర్ ఆదర్శనగర్ కు చెందిన టింగ్లేకర్ శ్రీధర్ (45) శనివారం అర్ధరాత్రి తిమ్మారెడ్డిపల్లి గ్రామ శివారులోని హొటల్ ల వద్ద రాజీవ్ రహదారి పక్కన ఒంటిపై కిరోసిన్ పోసుకొని నిప్పు అంటించుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఇది గమనించిన స్థానికులు మంటలు ఆర్పి వారిని కాపాడే ప్రయత్నం చేసినప్పటికీ లక్ష్మి సంఘటన స్థలంలోని మృతిచెందగా 80% కాలిన గాయాలతో ఉన్న శ్రీధర్ ను టోల్గేట్ అంబులెన్స్ సిబ్బంది సిద్దిపేట ప్రభుత్వ దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతురాలు లక్ష్మికి భర్త మరణించగా శ్రీధర్ తో పాటు సిద్దిపేట లో కొంతకాలం ఓ ఇంటిలో కిరాయికి ఉండి అక్కడి నుంచి చేర్యాలకు వెళ్లారు. అయితే శ్రీధర్ అనారోగ్యంతో బాధపడుతూ పలు దవాఖానాల్లో వైద్యం తీసుకుంటున్న మెడికల్ రిపోర్టులు సంఘటన స్థలంలో లభ్యమయాయని పోలీసులు తెలిపారు. అనారోగ్య కారణాలవల్లనే లక్ష్మి, శ్రీధర్





ఆత్మహత్యకు పాల్పడి ఉంటారని పోలీసులు అభిప్రాయపడుతున్నారు. ఇదివరకు కిరాయికి ఉన్నచోట శ్రీధర్ తన అక్క కొడుకు అని లక్ష్మి ఇంటి యజమానులతో చెప్పిందని పోలీసుల విచారణలో తెలిసింది. ఇద్దరూ ఒకేసారి ఆత్మహత్యకు పాల్పడడానికి గల కారణాలను గురించి పోలీసులు విచారణ చేస్తున్నారు. ఈ మేరకు కుకునూరు పల్లి ఎస్ఐ శ్రీనివాస్ కేసు నమోదు చేసుకొని విచారణ చేస్తున్నారు శవాలను పోస్టుమార్టం నిమిత్తం సిద్దిపేట ప్రభుత్వ దవాఖాన కు తరలించారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

మద్దూర్/మేజర్ న్యూస్: మద్దూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1999-2000 ఎస్ఎస్సి బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 25 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థులు ఒకే వేదికపై కలుసుకొని ఒకరికి ఒకరు యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. నాటి పాఠశాలలో గడిపిన జ్ఞాపకాలను నెమరేసుకొని ఆటపాటలతో గడిపారు. అనంతరం ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.



# క్రీడల్లో గెలుపొందిన వారికి

## బహుమతులు అందజేసిన రమణ






రామచంద్రపురం మేజర్ న్యూస్ : తెల్లాపూర్ నైబర్హుడ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్నటువంటి క్రీడ పోటీల్లో భాగంగా ఈరోజు టెన్నిస్ మరియు మహిళల త్రో బాల్ ఫైనల్ పోటీలు జరిగాయి. మహిళల త్రో బాల్ ఆటలో విజన్ ఇన్ఫినిటీ విల్లాస్ జట్టు విజేతగా నిలువగా మేఫేర్ అపార్ట్మెంట్ జట్టు రన్నర్స్ గా నిలిచారు. టెన్నిస్ క్రీడా పోటీలు అపర్ణ జెనీత్ చెందిన కరణ్ విజేతగా , ఆస్తా గ్రీన్ హోమ్స్ చెందిన జయ్ రన్నర్ గా గెలుపొందారు. రేసింగ్ ఏహెడ్ అనే సంస్థ ఈ క్రీడల్లో గెలుపొందిన విజేతులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో తెల్లాపూర్ నైబర్హుడ్ అసోసియేషన్ అధ్యక్షులు ఈశ్వరగారి రమణ, టెన్నిస్ కన్వీనర్ రామ్ కుమార్, త్రో బాల్ కన్వీనర్ తాన్య, తెనా కార్యనిర్వాహక సభ్యులు ప్రతాప్, రవి కిరణ్ మరియు రేసింగ్ ఏహెడ్ ప్రతినిధులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మా తల్లి.. మమ్మల్ని చల్లంగా చూడుతల్లి



కౌడిపల్లి మేజర్ న్యూస్: కౌడిపల్లి మండల పరిధిలోని తునికి గ్రామ శివారులో వెలిసిన శ్రీ నల్ల పోచమ్మ ఆలయానికి ఆదివారం వివిధ ప్రాంతాల నుండి భారీగా తరలివచ్చిన భక్తులు అమ్మా తల్లి మమ్మల్ని చల్లంగా చూడుతల్లి అంటు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తూ అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఉదయం నుండి ఆలయంలో ఆలయ పూజారుల ఆధ్వర్యంలో అందంగా అలంకరించిన అమ్మవారికి అమృతాభిషేకం, కుంకుమార్చన, ప్రత్యేక అలంకరణ , చేసి పూజ కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు. మహిళా భక్తులు అమ్మవారికి ఓడి బియ్యం పోసి నైవేద్యం సమర్పించారు. భక్తులు తమ వద్ద అందంగా అలంకరించిన బోనాలు నెత్తిన పెట్టుకొని డప్పు దరువులతో పోతరాజుల నృత్యాలు శివశక్తుల పూనకాలు నల్ల పోచమ్మకు జై అంటూ ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి అమ్మవారికి బోనం సమర్పించారు. ఆలయ ప్రాంగణంలో తమ కోరికలు నెరవేరాలని మహిల భక్తులు ముడుపులు కట్టారు. ఆలయ ప్రాంగణంలో భక్తులు విందు భోజనాలు చేసి సేద తీరారు . భక్తుల సౌకర్యార్థం ఆలయ ఈవో రంగా రావు ,సకల సౌకర్యాలను కల్పించారు. ఈ కార్యక్రమంలో, జూనియర్ అసిస్టెంట్ వెంకటరెడ్డి ఆలయ సిబ్బంది రాజు గ్రామ పెద్దలు భారీగా తరలివచ్చిన భక్తులు తదితరులు పాల్గొన్నారు.